నవభూమి
హైదరాబాద్
19 మార్చి ,2025 బుధవారం | పేజీలు:8
www.epaper.navabhoomi.in




# రిజర్వేషన్ నియమావళిపై సమీక్ష

- ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య
- ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు మరిన్ని అవకాశాలు కల్పించేందుకు కీలక నిర్ణయాలు
- తెలంగాణలోని 14 విశ్వవిద్యాలయాల్లో పీహెచ్‌డి ప్రవేశ పరీక్షలు రిజర్వేషన్ విధానాలను అనుసరిస్తూ నిర్వహణ
- జగిత్యాల, మంథని, సిరిసిల్ల, కరీంనగర్ ప్రాంతాల్లో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు ప్రణాళికలు

**కూకట్‌పల్లి, మార్చి 18, (నవభూమి ప్రతినిధి ) :** జేఎన్టీయూ హెచ్‌లో మంగళవారం సేవా సంబంధిత విషయాలు, రిజర్వేషన్ నియమావళిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో జేఎన్టీయూ హెచ్ వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషెన్ కుమార్ రెడ్డి, రెక్టర్ డా. కె. విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వరరావు తో పాటు యూనివర్సిటీ అధికారులు, ఎస్సీ, ఎస్టీ టీచింగ్, నాన్-టీచింగ్ స్టాఫ్ సభ్యులు ఇతర స్టేక్‌హొల్డర్లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రవేశాలు, అధ్యాపక నియామకాలు, రిజర్వేషన్ అమలు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అందించబడుతున్న ప్రోత్సాహక కార్యక్రమాలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరాలతో పోలిస్తే ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ప్రవేశాల్లో పెరుగుదల కనిపించిందని స్పష్టం చేశారు. అనేక మంది ఓపెన్ కేటగిరీ ద్వారా కూడా సీట్లు పొందారన్నారు. తెలంగాణలోని 14 విశ్వవిద్యాలయాల్లో పీహెచ్ డి ప్రవేశ పరీక్షలు రిజర్వేషన్ విధానాలను అనుసరిస్తూ నిర్వహించబడ్డాయన్నారు. టీజీపీఎస్సీ ద్వారా 75 మంది నాన్-టీచింగ్ స్టాఫ్ నియమించగా, ప్రస్తుతం 55 మంది విధుల్లో ఉన్నారన్నారు. అంబేద్కర్ జయంతి, సావిత్రిబాయి పూలే మహిళా దినోత్సవం, నిపుణుల ఉపన్యాసాలు వంటి కార్యక్రమాలను యూనివర్సిటీ నిర్వహిస్తోందని తెలిపారు. ప్రస్తుతం 114 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు విధుల్లో ఉన్నారని, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ అమలుకు స్పష్టమైన మార్గదర్శకాలు లేవన్నారు. దీన్ని అధికారికంగా అమలు చేయడం ద్వారా మరిన్ని అవకాశాలు కల్పించేందుకు యూనివర్సిటీ కృషి చేస్తోందన్నారు. విద్యా పరిపాలన సంస్కరణలకు సంబంధించి పలు ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించబడ్డాయన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులలో 85-90 శాతం మంది ప్రభుత్వ స్కాలర్షిప్ పొందుతున్నారని, వారికి సరిగ్గా శిక్షణ అందించడం ద్వారా ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. జగిత్యాల, మంథని కళాశాలలను మోడల్ ఇన్‌స్టిట్యూషన్‌లుగా అభివృద్ధి చేయాలని ప్రణాళికలు రూపొందించారన్నారు. ఎలక్ట్రిక్ వెహికల్స్, బ్యాటరీ టెక్నాలజీ వంటి రంగాల్లో నైపుణ్య శిక్షణ అందించడంతో పాటు విద్యార్థులు స్వంతంగా స్టార్టప్‌లు ప్రారంభించేలా ప్రోత్సహించాలన్నారు. జగిత్యాల, మంథని, సిరిసిల్ల, కరీంనగర్ ప్రాంతాల్లో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి వంటి వారితో చర్చలు జరిపి, ప్రభుత్వ మద్దతు పొందేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జేఎన్టీయూ హెచ్ వైస్ ఛాన్సలర్ కిషెన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, భాషా ప్రావీణ్యత, పరిశ్రమలలో అవకాశాలు గురించి వివరించారు. ఆన్‌లైన్ ఎడ్యుకేషన్, అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలు పొందాలంటే ఇంగ్లీష్ ప్రొఫిషియెన్సీ అత్యవసరమన్నారు. పర్మనెంట్ ఫ్యాకల్టీ కొరత తీర్చేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు ఎన్టీపిసి వంటి పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు మెరుగుపడేలా శిక్షణ ఇవ్వాలన్నారు. పరిశ్రమ అవసరాలను దృష్టిలో ఉంచుకుని తగిన పరీక్షలు క్లియర్ చేస్తే రూ.3.5-7 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయన్నారు. కోర్ సెక్టార్ ఉద్యోగాలు ఐటీ ఉద్యోగాల కంటే స్థిరత ఎక్కువ. ఐటీ రంగంలో ఉన్నట్లుగా తరచుగా కొత్త స్కిల్స్ నేర్చుకోవాల్సిన అవసరం ఉండదన్నారు. 90 శ్షాతం విద్యార్థులు రెసిడెన్షియల్ కావడంతో, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంగ్లీష్ ప్రొఫిషియెన్సీ మెరుగుపర్చుకోవడం అత్యవసరమన్నారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం, భాషా ప్రావీణ్యత పెంపొందించుకోవడం తద్వారా పోటీదారుల కంటే మెరుగైన అవకాశాలు పొందగలరని వైస్-చాన్సలర్ తెలిపారు. ఈ సమీక్షా సమావేశం ద్వారా రాబోయే రోజుల్లో యూనివర్సిటీలో రిజర్వేషన్ అమలు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు మరిన్ని అవకాశాలు కల్పించేందుకు కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలిపారు.



## ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం..

# 30 ఏళ్ల కల సాకారం

**హైదరాబాద్ మార్చి 18, (నవభూమి ప్రతినిధి ) :** ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ బిల్లు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. దశాబ్దాలుగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ పోరాటానికి గొప్ప విజయం లభించింది. ఇక, ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ' స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ దళితులకు అండగా ఉంటోంది. దశాబ్ధాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరుగుతోంది. ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. బిల్లును ఎకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు నా కృతజ్ఞతలు. నేను ముఖ్యమంత్రిగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం సంతోషం' అని అన్నారు. బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఎస్సీ సామాజిక వర్గ ఎమ్మెల్యేలు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ షమీమ్ అక్తర్ ఏక సభ్య కమిషన్ సిఫార్సు చేసిన ప్రకారమే 3 గ్రూపులతో ఎస్సీ వర్గీకరణ బిల్లును రూపొందించింది. ఎస్సీల్లో అత్యంత వెనుకబడిన 15 కులాలను గ్రూప్ 1లో చేర్చారు. మొత్తం జనాభాలో వీరి జనాభా 3.288గా ఉంది. వీరికి 1 శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. మధ్యస్థంగా లబ్ధిపొందిన 18 కులాలను గ్రూప్ 2లో చేర్చారు. వీరి జనాభా 62.748గా ఉంది. వీరికి 9శాతం రిజర్వేషన్ కల్పించారు. కాస్త మెరుగైన ప్రయోజనాలు పొందిన 26 కులాలను గ్రూప్ 3లో వేశారు. వీరి జనాభా 33.963గా ఉంది. వీరికి 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఏ,బీ,సీ,డీ, కేటగిరీలుగా ఎస్సీ వర్గీకరణను చేసే అవకాశం లేదని కమిషన్ స్పష్టం చేసింది. ప్రభుత్వం.. కమిషన్ సిపార్సుతో పాటు ఎపిరికల్ డేటాను దృష్టిలో పెట్టుకుని న్యాయపర చిక్కులు రాకుండా ఉండేలా బిల్లును సిద్ధం చేసింది. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఎస్సీ జనాభా 1,38,78,078. వీరిలో మాదిగలు 67,02,609 ఉండగా.. మాలలు 55,70,244 మంది ఉన్నారు. ఈ లెక్కల ప్రకారం మాలల జనాభా కంటే మాదిగల జనాభా 11.3 లక్షలు ఎక్కువ. ఎస్సీల్లో కేవలం ఈ రెండు కులాల జనాభానే 80 శాతం వరకు ఉంటుందని ఓ అంచనా. అందరికీ కలిపి 15 శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. ఈ మొత్తం కోటాలో మాలలే ఎక్కువ లాభం పొందుతున్నారనే గొడవ దశాబ్దాల క్రితమే మొదలైంది. 1972 నుంచి మాదిగ వర్గానికి చెందిన నేతలు ముఖ్యమంత్రుల్ని కలుస్తూ వినతి పత్రాలు ఇస్తూ వచ్చారు. మందా క్రిష్ణ మాదిగ కూడా దీనిపై ఎప్పటినుంచో మాట్లాడుతున్నారు..' 1996 నాటికి మాదిగలు 18 వేల ఉద్యోగాల్లో ఉండగా, వాటిలో 80-90 శాతం నాల్గో తరగతి ఉద్యోగాలే. మరోవైపు, మాలలు అన్ని రకాలవీ కలిపి 72 వేల ఉద్యోగాల్లో ఉన్నారు' అని అన్నారు.



**బీసీ సంఘాలు అలా చేయొద్దు..రేవంత్ కీలక సూచన**

పూర్తి పారదర్శకంగా కులగణన సర్వేను పూర్తి చేశామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. బీసీ సంఘాలతో సీఎం రేవంత్‌రెడ్డి ఇవాళ(మంగళవారం) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కోసం చాలా పోరాటాలు జరిగాయన్నారు. ఈ పోరాటంలో ఎంతోమంది ప్రాణాలు అర్పించారని గుర్తుచేశారు. 2004లో ఉషామెహ్రా కమిటీ వేసి సమస్య పరిష్కారానికి ఆనాడే కాంగ్రెస్ ప్రయత్నించిందని చెప్పారు. ఇన్నాళ్లకు తాను సీఎంగా ఉన్నప్పుడు.. సమస్య పరిష్కారం కావడం సంతోషకరమని సీఎం రేవంత్ తెలిపారు. దేశవ్యాప్తంగా దళితులకు కాంగ్రెస్ అండగా ఉంటోందని ఉద్ఘాటించారు. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ ఎన్నో అవకాశాలు ఇచ్చిందని తెలిపారు. కోర్టు తీర్పు ఇచ్చిన గంటలోనే వర్గీకరణ అమలు చేస్తామని చెప్పామని అన్నారు. దళితుల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ అనేక నిర్ణయాలు తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఉమ్మడి ఏపీకి దళిత సీఎంను చేసిన ఘనత కూడా కాంగ్రెస్‌దేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. షమీమ్ అక్తర్ నివేదికను మార్చకుండా ఆమోదించామని గుర్తుచేశారు. 59 ఎస్సీ ఉపకులాలను 3 గ్రూపులుగా కమిషన్ విభజించిందని తెలిపారు. 59 కులాలు పొందిన ప్రయోజనాల ఆధారంగా కమిషన్ సిఫార్సులు చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఎవరూ అడక్కముందే ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీకి బీసీ కులగనన ఆలోచన వచ్చిందని అన్నారు.2011 తర్వాత ఇప్పటి వరకు కేంద్రం జనాభా లెక్కలు చేయలేదని అన్నారు.బీసీలు రాహుల్ గాంధీకి అభినందనలు తెలపాలని అన్నారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా అధికారంలోకి వచ్చిన రాష్ట్రాల్లో కులగణన నిర్వహిస్తామని రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కుల గణన సర్వే నిర్వహించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆయనకు కృతజ్ఞత సభ పెట్టాలి. రాహుల్ గాంధీకి పది లక్షల మందితో కృతజ్ఞత సభ పెట్టండి. పరేడ్ గ్రౌండ్‌లో ఈ సభ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచుకోవాలంటే ముందుగా జనాభా లెక్క తేలాలని అన్నారు. ఆ లెక్కలకు చట్టబద్ధత కల్పించాలి.. అప్పుడే రిజర్వేషన్లు పెంచుకునేందుకు వీలుంటుందని తెలిపారు.

# రాధాకృష్ణ దేవాలయం వార్షికోత్సవానికి రావుల శేషగిరిని ఆహ్వానం



**కుత్బుల్లాపూర్ - మార్చి 18:(నవభూమి ప్రతినిధి)** దేవేందర్ నగర్ ప్రాంగణ శ్రీ రాధాకృష్ణ దేవాలయం 7 వార్షిక మహా ఉత్సవం సందర్భంగా మార్వాడి సోదరులు కలిసి ఈరోజు బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఆహ్వానం పత్రిక ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ శివ హనుమాన్ హరి చొట్టు తదితరులు పాల్గొన్నారు

# భగత్ సింగ్ నగర్ వ్యవస్థాపకులు వై.పెంచల్ రెడ్డి , షహీద్ భగత్ విగ్రహాలకు ఘనంగా నివాళులు





**కుత్బుల్లాపూర్ - మార్చి 18:(నవభూమి ప్రతినిధి)** భగత్ సింగ్ నగర్ వ్యవస్థాపకులు అమరుడు యలమూరి పెంచల్ రెడ్డి 28 వర్ధంతి సభ భగత్ సింగ్ నగర్ లో జరిగినది. ఉదయం 10 గంటలకు జరిగిన ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు, ప్రజలు పాల్గొని యలమూరి పెంచల్ రెడ్డి విగ్రహానికి షహీద్ భగత్ సింగ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. వారి చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఇట్టి కార్యక్రమంలో దళిత చైతన్య కళామండలి అధ్యక్షులు నిషాని చందర్, భగత్ సింగ్ నగర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బి సత్యం, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జెల్లా వెంకటేష్ తదితరులు ప్రసంగిస్తూ అమరుడు యలమూరు పెంచల్ రెడ్డి గారి త్యాగాలను కొనియాడారు భగత్ సింగ్ నగర్ నిర్మాణం సాహసంతో, త్యాగాలతో కూడుకున్నదని గుర్తు చేసుకున్నారు. పేద ప్రజలకు గూడు కల్పించే విషయంలో తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన గొప్ప వ్యక్తిగా పెంచల్ రెడ్డి గారిని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో వై జనార్దన్ రెడ్డి, వై నరసింహారెడ్డి, డి కృష్ణమూర్తి, మజ్జారి శ్రీనివాస్, భాస్కరరావు, ఏ రాజిరెడ్డి, ప్రేమ్ కుమార్, జి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జగద్గిరిగుట్ట కల్లుగీతా పారిశ్రామిక సంఘం అధ్యక్షులుగా ఓరుగంటి కృష్ణా గౌడ్, నవభూమి/కుత్బుల్లాపూర్

# యూనివర్సిటీలో నిర్మిస్తున్న ఎస్టీ హాస్టల్‌ను పూర్తి చేయాలి

■ **జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ విద్యార్థులు**

**కూకట్‌పల్లి, మార్చి 18, (నవభూమి ప్రతినిధి) :** యూనివర్సిటీలో నిర్మిస్తున్న ఎస్టీ హాస్టల్ ను త్వరితగతిన పూర్తి చేయాలని జేఎన్టీయూ హెచ్ విద్యార్థులు అన్నారు. మంగళవారం జేఎన్టీయూ హెచ్ విద్యార్థులు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్లాగ్ టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. యూని వర్సిటీలో చదువుకుంటున్న విద్యార్థులు ఫెలోషిప్, స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ త్వరగా విడుదల చేయాలని అన్నారు. పోటీ పరీక్షలకు కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలి అని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు లకా వత్ భాను ప్రకాష్ నాయక్, ఆకాశ్ నాయక్, సన్నీ ఇమ్మన్యుయల్, సురేష్, సాయి కిరణ్, భాను, ప్రేమ్, సాయి



కుమార్ తదితరులు పాల్గోన్నారు

# గాజుల రామారం 307/1 ప్రభుత్వ స్థలంలో వెలసిన అక్రమ నిర్మాణాలను తొలగించాలి

■ **హైడ్రాకు ఫిర్యాదు చేసిన జర్నలిస్టు తన్నీరు శ్రీనివాస్**

**కుత్బుల్లాపూర్- మార్చి 18:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ పరిధిలోని గాజుల రామారం సర్వేనెంబర్ 307/1 లోని ప్రభుత్వ స్థలంలో వెలిసిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని కోరుతూ జర్నలిస్ట్ తన్నీరు శ్రీనివాస్ మంగళవారం హైడ్రా అడిషనల్ కమిషనర్ పాపయ్యకు ఫిర్యాదు చేశారు. జనవరి 2024 నుండి నేటి వరకు జరుగుతున్న ప్రభుత్వ స్థలాల ఆక్రమణల విషయమై స్థానిక తహసిల్దార్, ఆర్ డిఓ జిల్లా కలెక్టర్ లకు అనేకసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ లాభం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్రమణలు తొలగింపులో రెవెన్యూ అధికారులు అలసత్వం వహిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సర్వే నెంబర్ లో భారతీయ జనతా పార్టీ మైనార్టీ సెల్ నాయకుడు అల్లం భరత్ రెడ్డి. వాసి దేవా అనే వ్యక్తులు ఇప్పటికే 7 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని 200, 300, 400 బిట్లుగా లే అవుట్ చేసి ప్రభుత్వ స్థలాన్ని బహిరంగంగానే విక్రయిస్తున్నారని ఆయన వివరించారు. ఈ విషయంలో కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ అధికారులు భూ కబ్జాదారులకు పూర్తిగా సహకరిస్తున్నారని అన్నారు. జనవరి 2024న 15 సింగల్ గదులు నిర్మించిన కబ్జాదారులు ప్రస్తుతం 7 ఎకరాల్లో సుమారు 50 ఇళ్ల నిర్మాణం పూర్తి చేశారని ఆయన వివరించారు. కబ్జాదారుడు అల్లం భరత్ రెడ్డి పది గదులను నిర్మాణం చేసి హైకోర్టును తప్పుదారి పట్టించి ఐదు ఎకరాలకు స్టేను తీసుకొచ్చారని ఆయన వివరించారు. పొజిషన్ లో పది గదులు మాత్రమే ఉండగా, ఐదు ఎకరాలలో సింగిల్ గదుల నిర్మాణాలు ఉన్నాయంటూ హైకోర్టును తప్పుదారి పట్టించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. హైకోర్టు ఇచ్చిన ఐదు ఎకరాల స్టేను అడ్డం పెట్టుకొని ఆ స్థలంలో జోరుగా నిర్మాణాలు కొనసాగిస్తున్నారని వివరించారు. హైకోర్టు యధాతథ స్థితిని మాత్రమే కొనసాగించాలని సూచించగా కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారుల సహకారంతో నేటికీ 7 ఎకరాలలో నిర్మాణాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ విషయం స్థానిక కుత్బుల్లాపూర్ తహసిల్దార్ 10 జనవరి పదవ తేదీ నాటికి 15 సింగల్ గదులు నిర్మించి ఉన్నాయని, వాటిలో ఐదు గదులు తొలగిందామని, మరో 10 తొలగించే లోపే హైకోర్టు స్టే విధించిందని హైకోర్టుకు తన కౌంటర్ పిటిషన్ లో పేర్కొన్నారని వివరించారు జనవరి 10న పది గదులు మాత్రమే ఉంటే ఇప్పటివరకు సుమారుగా 50 ఇళ్ల నిర్మాణం జరగడానికిస్థానికరెవెన్యూఅధికారులసహకరించినట్లుస్పష్టంగాఅర్థమవుతుందన్నారు. దీంతో హైకోర్టు విధించిన యధాతథ స్థితిని కబ్జాదారులు అతిక్రమించారని స్పష్టమవుతుందన్నారు. కబ్జాదారులు గుర్తు తెలియని వ్యక్తులు 307/1 సర్వే నెంబర్ కు సంబంధం లేని వ్యక్తులతో ఒక వంద రూపాయల బాండ్ పేపర్ తో నోటరీ చూపిస్తూ హైకోర్టును కూడా కబ్జాదారులు తప్పుదారి



పట్టించారని అన్నారు. విచిత్రమైన విషయం ఏంటంటే కబ్జాదారులు హైకోర్టు నుండి స్టే తీసుకోవడానికి సమర్పించిన పత్రాల్లో అల్లం భరత్ రెడ్డి కొనుగోలు చేసినట్లు చూపిస్తున్న పత్రాల్లో కొనుగోలు దారుడు ఫోటో కానీ, వేలిముద్రలు గాని లేవన్నారు. ఈ స్థలం సర్వేనెంబర్ 307 మొత్తం 441.13 ఎకరాలు దర్గాయి బేగం కు చెందిందన్నారు. 1970-71 లో ల్యాండ్ రిఫార్మెన్స్ ట్రిబ్యునల్ వారు మొత్తం 318. 11 ఎకరాలను సీసీ నెంబర్ 595/%ఎ%/75 సర్కారీ సీలింగ్ (ప్రభుత్వ స్థలం) గా నిర్ధారించారని వివరించారు. ఇందులో నుండి అల్లం భరత రెడ్డి, వాసి దేవాలు ఇప్పటి వరకు సుమారు 7 ఎకరాలలో కబ్జాల నిర్మాణాలు కొనసాగిస్తున్నారని అన్నారు. అయితే దర్గాయి బేగం వారసులుగా కొంతమందిని సృష్టించి, తప్పుడు పత్రాలు, సహకారంతో అల్లం భారతి రెడ్డి వాసి దేవా అను వ్యక్తులు ఒక పథకం ప్రకారం ప్రభుత్వ స్థలంలో అమ్మకాలను జరుపుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ స్థలాన్ని ఏకంగా డి స్కై ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ అని పేరుతో హోర్డింగులను పెడుతూ ప్రభుత్వ స్థలంలో పకడ్బందీగా అమ్మకాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. అసలు డి స్కై ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అనేది ఇక్కడి సర్వే నెంబర్ 307/1 ప్రభుత్వ స్థలాల విక్రయాల కొరకే ఏర్పాటు చేశారని తెలిపారు. డబ్ల్యూ పి నెంబర్ 9348/2022 ద్వారా వాసిదేవా ఈ స్థలం నాదంటూ కేసు వేశారని, అది పెండింగ్ లో ఉండగానే అతని వ్యాపార భాగస్వామి అల్లం భరత్ రెడ్డి 5 ఎకరాలు తాను కొలుగోలు చేశానని, అందులోను పూర్తిగా నిర్మాణాలు ఉన్నాయంటూ హైకోర్టును తప్పుదారి పట్టించి స్టేట్ తీసుకొచ్చారని తెలిపారు. అప్పటికి ఈ స్థలంలో పది గదులు మాత్రమే ఉన్నాయన్నారు. ప్రభుత్వ స్థలాన్ని ఒక పథకం ప్రకారం ఓ ప్రైవేటు సంస్థకు చెందిన స్థలంగా చూపుతూ అమాయకులకు స్థలాలను అంటగడుతున్న అల్లం భరత్ రెడ్డి, వాసి దేవాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కబ్జా ఆయన కోరారు. భవిష్యత్తు తలల కోసం ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని ఆయన కోరారు.

# జెడ్పీహెచ్ఎస్ కంబాలపల్లిలో వార్షికోత్సవం పదోతరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

**మహబూబాబాద్ టౌన్ మార్చి 18, నవభూమి:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్) కంబాలపల్లిలో మంగళవారం వార్షికోత్సవం, పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం వైభవంగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ బాబు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి, మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, జెడ్పీహెచ్ఎస్ కంబాలపల్లి పాఠశాల జిల్లాలో ప్రముఖ స్థానాన్ని కలిగి ఉందని ప్రశంసించారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో జరిగే వివిధ పోటీలలో ఈ పాఠశాల విద్యార్థులు నిలకడగా బహుమతులు సాధిస్తున్నారని ఆయన తెలిపారు. అంతేకాక, వివిధ సబ్జెక్టులలో నిర్వహించే టాలెంట్ టెస్ట్‌లలో కూడా వారు ఉత్తమ ప్రదర్శన కనబరుస్తున్నారని అన్నారు. బోర్డు పరీక్షలు రాసే పదవ తరగతి విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా సమర్థవంతంగా పరీక్షలు రాయాలని, అత్యధిక మార్కులు సాధించి పాఠశాలకు కీర్తి తీసుకురావాలని కోరారు.

# మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం : మున్సిపల్ కమీషనర్





**మేడ్చల్ - మార్చి 18:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ మున్సిపల్ పరిదిలో ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యను తెలుసుకొని పరిష్కారించుటకు ఈ రోజు సాయంత్రం ఘన్పూర్ గుట్ట వద్ద వాటర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుడిఇ విజయలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి మేడ్చల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, చీర్ల రమేష్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గారితో టి యాదయ్య , మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ డివి,ఇఇ గార్ల తో సహా పరిశీలించి అక్కడివాటర్ వర్క్స్ మిషన్ భగీరథ సిబ్బందితో మాట్లాడి మేడ్చల్ మున్సిపాలిటీ ప్రజలకు సరిపడా నీటిని అందించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు మిషన్ భగీరథ సిబ్బందిని సమన్వయం చేస్తూ పది రోజుల్లోగా మున్సిపల్ పరిధిలో నీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలియజేశారు

# టీపీసీసీ లేబర్ సెల్ కార్యదర్శిగా శరగడం నర్సింగ రావు నియామకం



**కుత్బుల్లాపూర్ - మార్చి 18:(నవభూమి ప్రతినిధి)** పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ,చైర్మన్ రాంబాగ్ ప్రకాశ్ గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి కి టీపీసీసీ లేబర్ సెల్ కార్యదర్శి గా శరగడం నర్సింగ రావుని నియమించిన సందర్భంగా వారికీ ధన్యవాదాలు తెలియజేస్తూ ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మధ్యదాపూర్వకంగా కలవగా హన్మంత్ రెడ్డి శాల్వాతో సత్కరించారు.

# కూకట్‌పల్లి సీఐ రాజేష్‌కు శుభాకాంక్షలు



**కూకట్‌పల్లి, మార్చి 18, (నవభూమి ప్రతినిధి) :** కూకట్‌పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాజేష్ ని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పిడికిటి గోపాల్ చౌదరి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందించి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు

# సామాజిక బాధ్యతతో చెరువులను పరిరక్షించుకోవాలి

- కాయిదమ్మ కుంట సుందరీకరణ పనుల పరిశీలన
- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి18:** సామాజిక బాధ్యతతో చెరువులను పరిరక్షించుకోవాలని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. హఫీజ్ పేట డివిజన్ పరిధిలోని కాయిదమ్మ కుంట చెరువు సుందరీకరణలో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునరుజ్జీవనం పనును పిఏసి చైర్మన్ గాంధీ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ కాయిదమ్మ కుంట చెరువు పునరుద్ధరణ ప్రభుత్వం, పరిశ్రమలు, సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు పర్యావరణ పురోగతికి దోహదం చేస్తాయని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుందని అన్నారు. త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలియజేశారు. మురుగు నీరు చెరువులో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ (యుజిడి) నిర్మాణం, అలుగు మరమ్మత్తులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతామని చెప్పారు. సామాజిక బాధ్యతతో సంరక్షించుకోవాలని, చెరువుల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే తెలియచేసారు

# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి

- జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డికి వినతి పత్రం
- శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 18:** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలు కాలనీలలో అభివృద్ధి పనుల కొరకు నిధులు మంజూరు చేయాలని జడ్సీకి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి.జగదీశ్వర్ గౌడ్ వినతిపత్రం అందజేశారు. మంగళవారం శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఆర్.ఉపేందర్ రెడ్డిని కలిసి అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా జగదీష్ గౌడ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశంలో, ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నేతృత్వంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ముఖ్యంగా హఫీజ్ పేట్, మాదాపూర్ డివిజన్ల పరిధిలోని పలు కాలనీలలో సరిపడా వీధి దీపాలు లేనందువల్ల పాదచారులు, వాహనదారులు రాత్రి పూట చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. చాలా ప్రాంతాల్లో లింక్ రోడ్ల నిర్మాణం చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని జగదీశ్వర్ గౌడ్ కోరారు

## బస్తిలోని సమస్యలను పరిష్కరించి

# దీన్ దయాల్ నగర్‌ను అభివృద్ధి పరచాలి

- కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్




**కూకట్‌పల్లి, మార్చి 18, (నవభూమి ప్రతినిధి) :** బస్తి లోని సమస్యలను పరిష్కరించి దీన్ దయాల్ నగర్ ను అభివృద్ధి పరచాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. ఫతేనగర్ డివిజన్ పరిధిలో దీన్ దయాల్ నగర్ బస్తీ అసోసియేషన్స్ అధ్యక్షుడిగా విజయభాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా హరిప్రసాద్ లు ఎన్నికైన సందర్భంగా మంగళవారం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ని కలిసి ఆశీర్వచనాలు తీసుకున్నారు. వారితో బండి రమేష్ మాట్లాడుతూ బస్తి వారి అందరితో సమైక్యంగా కలిసి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, గోవింద్, శివా చౌదరి, రమణ, భరత్, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తా: ఎమ్మెల్యే

**శంకర్‌పల్లి మార్చి 18 నవభూమి విలేకరి-** శంకర్ పల్లి మార్కెట్ కమిటీ అభివృద్ధికై తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు మంగళవారం నాడు చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య శంకర్ పల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతనంగా నియామకమైన చైర్ పర్సన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్ మరియు పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. రైతులకు సేవ చేసే భాగ్యం నూతన పాలకవర్గ సభ్యులకు దక్కిందని, బాధ్యతగా పనిచేయాలని సూచించారు.

# ప్రజా సంక్షేమమే నా ధ్యేయం : కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ - మార్చి 18:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజవర్గ ప్రజలను కలిసి వారి సమస్యలుఅడిగితెలుసుకున్నారు.అనంతరం పలు ఆహ్వానాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు..ప్రజా సమస్యల పట్ల సంబంధిత అధికారులతో మాట్లాడారు..ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సంక్షేమం కోసం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు.సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు..ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చోరువతో మన నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అన్నారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, పార్టీ నాయకులు, యువజన నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ సేవాదళ్ బి బ్లాక్ అధ్యక్షులుగా మొహ్మమద్





**కుత్బుల్లాపూర్ - మార్చి 18:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం కాంగ్రెస్ సేవాదళ్ బి -బ్లాక్ అధ్యక్షులుగా మొహమ్మెద్ అజమ్ ఎన్నికైన సందర్భంగా ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మధ్యదాపూర్వకంగా కలిశారు అనంతరం హన్మంతన్న శాల్వాతో సత్కరించ శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మైనారిటీ అధ్యక్షులు అంజద్ మరియు ఇమ్రాన్ పాల్గొన్నారు

# మచ్చ బొల్లారం డంపింగ్ యార్డ్ తరలింపునకు సహకరించండి

## రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరిన మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, మార్చ్ 18 :** అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం స్మశాన వాటికలో ఏర్పాటుచేసిన తాత్కాలిక డంపింగ్ యార్డ్ ను నిర్మానుష ప్రాంతానికి తరలించాలని దీనికి సహకరించాలని కోరుతూ మల్కాజ్గిరి శాసనసభ్యులు మరి రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. ఈ మేరకు ఆయన మంత్రిని కలిసి మెమో రాండం సమర్పించారు. డంపింగ్ యార్డ్ మార్చడంతో పాటు బొల్లారంలో రైల్వే ఆర్బియూ నిర్మాణానికి స్థలం కేటాయించి సహకరించాలని కోరారు

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా, రుణమాఫీ చేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- మేడ్చల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మల్లారెడ్డి
- భౌరంఫేట్‌లో భూములను కంజర్వన్ జోన్ నుంచి వెంటనే తీసివేయాలి
- భౌరంపేట్ భూములతో ప్రాంతంలో భూములను ఆర్1జోన్‌లో మార్చండి





**కుత్బుల్లాపూర్ - మార్చి 18:(నవభూమి ప్రతినిధి)** గండి మైసమ్మ. దుండిగల్, మండల పరిది బౌరంపేట గ్రామ రైతుల ఆవేదన మేరకు బౌరంపేట్ లో భూములకు కంజర్వేషన్ జోన్ తీసివేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి సూచన మేరకు దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో దరఖాస్తులు అప్లై చేయడం జరిగింది. బీజేపీ జిల్లా అధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి మాట్లాడుతూ 2012 సంవత్సరంలో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు జోన్ లు ఏర్పాటు చేయడం జరిగింది. అప్పుడు రైతులకు వ్యతిరేకంగా జోన్ల నిర్ధారణ చేయడం జరిగిందని,రైతులకు అనుకూలంగా జోన్లు ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. తెలంగాణ వచ్చిన తర్వాత కూడా కెసిఆర్ 10 ఏండ్ల పాలనలో కేవలం డబ్బులు దండుకోవడం తప్ప ఈ సమస్యకు ఎలాంటి పరిష్కారం చూపకుండా ముగిసింది. రైతుల పొలాల పక్కనే ఉన్న జోన్ లో లేని బడా సంస్థలు పెద్ద పెద్ద హై రైస్ అపార్ట్మెంట్లు నిర్మిస్తుంటే కంజర్వేషన్ జోన్ రైతులు వాటిని చూసి బిత్తరపోవాల్సిన పరిస్థితి ఉంది. అమ్ముకుంటే ధర రాక భవన నిర్మాణాలకు అనుమతులు రాక ప్రభుత్వం నుండి పరిహారంరాక ఆవేదన చెందుతున్నరన్నారు. మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కంజర్వేషన్ జోన్ తీసేయడానికి అప్లికేషన్లు ఇవ్వమని చిన్న పిలుపు ఇస్తే ఒకే రోజు 160 కి పైగా అప్లికేషన్లు రావడం జరిగింది. చాలా మంది వీలు లేక అందుబాటులో లేక ఇవ్వాల్సిన వరున్నారు ప్రస్తుత రేవంత్ రెడ్డి సర్కార్ కూడా మేడ్చల్ జిల్లా పరిధిలో అన్ని గ్రామాలలో రైతులకు రుణ మాఫీ చేయకుండా కనీసం రైతు భరోసా ఇవ్వకుండా రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారు ఎందుకివ్వరంటే మేడ్చల్ జిల్లా కమర్శియల్ ప్రైమ్ ల్యాండ్ అంట ఇవ్వాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వ తీరు, అప్పట్లో మేడ్చల్ రూరల్ గ్రామ పంచాయతీలుగా ఉండేది బీఆర్ఎస్ హయాంలో మున్సిపాలిటీలు చేసి అన్యాయం చేసింద్రు అంటే కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ మున్సిపాలిటీలు కూడా సరైన అభివృద్ధికి నోచుకోక ముందే జీహెచ్ఎంసీ లో విలీనం చేసి రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారు. మేడ్చల్ జిల్లా గ్రేటర్ లో కలిస్తే జిల్లాలో పట్టనీకరణ విస్తరిస్తుంది కూరగాయలు ఆకు కూరలు పండించే రైతులకు జీవనోపాధి దొరుకుతుంది పట్టనీకరణ చెందితే మేడ్చల్ జిల్లా రైతులు ఎవరు వ్యవసాయం చేయకూడదా. రైతులు బీజేపీ తరపున డిమాండ్ వెంటనే రైతు రుణమాఫీ చేయండి మరియు రైతు భరోసా ఇవ్వండి బౌరంపేట్ సహా అన్ని గ్రామాలు ఆర్ 1 జోన్ లోకి మార్చండి మేడ్చల్ బీజేపీ తరపున తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమం లో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనె మల్లారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి డి విగ్నేశ్వర్,నల్ల రామచంద్రరెడ్డి,ఏ మల్లేష్ యాదవ్,సర్గారి సత్తిరెడ్డి,మాజీ ఎంపీటీసీ జంగారెడ్డి డి ప్రభాకర్ రెడ్డి,డి సీతారాం రెడ్డి,ఎం జంగారెడ్డి,వై శ్రీనివాస్ రెడ్డి గ్రామ ప్రజలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఐయన్‌టియుసి అధ్యక్షులు కర్క నాగరాజుకు ఘన సన్మానం



**కూకట్ పల్లి, మార్చి 18, (నవభూమి ప్రతినిధి) :** ఇటీవల కూకట్ పల్లి నియోజకవర్గం ఐ. యన్.టి.యు.సి అధ్యక్షులుగా పదవి భాద్యతలు చేపట్టిన కార్మిక నాయకులు కర్క నాగరాజుని మంగళవారం ఆయన నివాసంలో మూసాపేట్ జై భీమ్ మాల బహుజన సంఘం అసోసియేషన్ కార్యవర్గం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మిక నేత దివంగత నేత పిజెఆర్ ను ఆదర్శనంగా తీసుకొని కార్మికుల సమస్యల పై నిరంతరం పోరాటం చేస్తున్నారన్నారు. శ్రమశక్తి అవార్డు,.దళిత రత్న అవార్డు గ్రహీత కర్క నాగరాజు ఆధ్వర్యంలో కూకట్పల్లి నియోజకవర్గం లో ఐ.యన్.టి.యు.సి ని బలోపేతం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సహకారంతో కార్మికుల సమస్యలు పరిష్కరిస్తారని ఆశభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ మాల బహుజన సంఘం అధ్యక్షులు ఎ.బలరాం, ప్రధానకార్యదర్శి డి.చక్రవర్తి, జాయింట్ సెక్రటరీ ఎ.బాలచందర్,కన్వీనర్ డి. మేఘష్యాముడు,సభ్యులు డి. కృష్ణా, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# కాలిన మామిడి తోటల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**వీపనగండ్ల మార్చి 19 నవభూమి-** సిపిఎం వీపనగండ్ల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వీపనగండ్ల గ్రామానికి చెందిన సంఘనమౌని వెంకటయ్య, పెద్ద శేషన్న, చిన్న శేషన్న, మిద్దె వెంకటయ్య సంబంధించిన 300 పైగా మామిడి చెట్లు కాలిపోయి నష్టం జరిగిన సందర్భంగా సిపిఎం గ్రామ నాయకులు కాలిపోయిన మామిడి తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి మాట్లాడుతూ,,, వీపనగండ్ల గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తిలు 300 మామిడి చెట్లు, 50 పైపులు, డ్రిప్పు, ట్రాన్స్ ఫర్ తగలబడి ఐదు లక్షల పైగా నష్టం అయిందని అన్నారు. తక్షణమే ప్రభుత్వం అధికారులు, హార్టికల్చర్ అధికారులు కాలిపోయిన చెట్లను పరిశీలించి, రైతులకు నష్టపరిహారం చెల్లించి రిపోర్టు పంపాలని. నష్టపోయిన అలాగే రైతులకు, ఐదు లక్షలు నష్ట పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ మధ్యకాలంలో జిల్లాలో పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామం, వీపనగండ్ల మండలం గోపాల్ దీన్నె గ్రామంలో, గడ్డివాములు దగ్ధం కావడం జరిగింది. ఈ రకంగా ఈ మధ్యకాలంలో కాలిపోయి నష్టపోతున్న రైతులకు ప్రభుత్వపరంగా రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఈశ్వర్, వెంకటేశ్వర్ గౌడ్, బాలస్వామి, రామకృష్ణ, నరసింహ, నక్క శీను, రైతులు వెంకటయ్య, శేఖర్, పాల్గొన్నారు.



# నీటి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే చొరవ

## 2 చోట్ల పవర్ బోర్ల పనుల ప్రారంభం

## మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ వెల్లడి



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి డివిజన్ పరిధిలో ప్రజలకు వేసవిలో నీటి సమస్య రాకుండా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్ని చర్యలు తీసుకున్నట్లు డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎల్ జగదీష్ గౌడ్ స్పష్టం చేశారు. మంగళవారం ఓల్డ్ మల్కాజిగిరి లో ప్రజల సమక్షంలో పవర్ బోర్ పనులను జగదీష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య ఏదైనా దానిని పరిష్కరించడం మే తన ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. పవర్ బోర్ల ఏర్పాటు కోసం ఎమ్మెల్యే పై ఒత్తిడి చేసి మంజూరు చేయించామని జగదీష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు మన్నెమ్మ , సువర్ణ, రాధిక, శోభ, అనురాధ, లలిత, జైలు, వసంత, కృష్ణవేణి, పద్మ, కేతన, నాగమణి,భాగ్య, పాండన్న , నర్సింహ,సుదర్శన్ గౌడ్, మల్లేశం ,శ్రీనివాస్.బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు సుధాకర్ పాల్గొన్నారు

# రాణిగంజ్ ఆర్టీసీ డిపోలో 195 వ వారం జ్ఞాన మాల



**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, మార్చ్ 18 :** ప్రతి మంగళవారం ఆర్టీసీ రాణిగంజ్ డిపోలో గల నవభారత నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత దేశ కార్మికుల తలరాతను మార్చిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి ఎస్సీ,ఎస్టీ, వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం రోజున జ్ఞాన పూలమాల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది బహుజన కార్మికులు ఏకమై కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరుగుతుంది195 వారం పూలమాలము ఈ వారము జ్ఞాన పూలమామరియు %u%విజయ్ కుమార్ శ్రామిక్ మరియు జీవన్ శ్రామిక్ సుద్దాల సురేష్ ఎం గోపి మరియు వెయ్యడం జరిగినది వారం వారం ప్రతి ఒక్కరికి అవకాశం ఇవ్వడం జరుగుతుంది ప్రతి ఒక్కరు జ్ఞాన పూలమాల వేయవచ్చునని నిర్వాహకులు సుద్దాల సురేష్ తెలిపారు

# మహిళా పారిశుద్ధ్య కార్మికులకు మహిళా దినోత్సవ పురస్కారాలు అందజేసిన ఎల్ఐసి అధికారులు

**అల్వాల్, నవభూమి ప్రతినిధి, మార్చ్ 18 :** ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే పురస్కరించుకొని లైఫ్ ఇన్సూరెన్స్ ఆఫ్ ఇండియా సిటీ బ్రాంచ్ తిరుమలగిరి 14 వారు జిహెచ్ఎంసి అల్వాల్ పారిశుద్ధ్య కార్మికులకు స్వీట్స్ అండ్ వాటర్ బాటిల్స్ 100 మందికి ప్రధానము చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఏఎంసీ నరసింహారెడ్డి ఏం హెచ్ వో రజిని ,ప్రభాకర్ ఎల్ఐసి ప్రతినిధులు మనీష్ జా ,అంజద్ అలీ ,నాగరాజు , యాద లయ్య సంజీవ్, లావణ్య శ్రీదేవి మాధవి లత ఉమ,



# జిల్లా కలెక్టరేట్ ముందు అంగన్వాడీల మహాధర్నా

- మహా ధర్నాలో పెద్ద ఎత్తున పాల్గొన్న అంగన్వాడీలు
- ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే పరిష్కరించాలని అంగన్వాడీల డిమాండ్
- బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాలతో ఐసిడిఎస్ అయోమయంగా ఉంది







**మేడ్చల్ (నవభూమి బ్యూరో)** సమస్యల పరిష్కారించాలనీ అంగన్వాడీలు ముట్టడి ఉంచారు.. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు 48 గంటల మహాధర్నకు దిగారు. బగ్గుమంటున్న ఎండలను లెక్కచేయకుండా కలెక్టరేట్ ముందు మహాధర్నాకు దిగారు.. అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ పిలుపుమేరకు 48 గంటల మహా ధర్నాను చేపట్టారు. యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి సునీత, బి శోభారాణి ఆధ్వర్యంలో జరగనున్న ఈ మహా ధర్నాలో అంగన్వాడీలు ఆయాలు పెద్ద పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం నెలకు 18 వేల రూపాయల జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ఈ అంశంపై జీవో విడుదల చేయాలని లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాల ద్వారా ఐ సి డి ఎస్ ను నిర్వీర్యం చేయాలని చూస్తుందని విమర్శించారు. ఇందులో భాగంగానే నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని తెచ్చిందని, దీనివల్ల ఐసిడిఎస్ మూతపడే పరిస్థితులకు దారి తీస్తాయనివిమర్శించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జే చంద్రశేఖర్ మాట్లాడుతూ ఐసిడిఎస్ వ్యతిరేక విధానాల అమలు రాష్ట్రంలో వెంటనే ఆపాలని, ఈ దిశగా అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్స్కు హెల్పర్స్ కు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, అంగన్వాడి కేంద్రాలనే నర్సరీ కేంద్రాలుగా మార్చాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే పీఎం శ్రీ, మొబైల్ సెంటర్స్ ఎన్ ఈ పి ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జి శ్రీనివాసులు, ఎన్ శ్రీనివాస్, బి లింగస్వామి, జి వెంకన్న, పి గణేష్, కృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు

# కబ్జాకు గురవుతున్న పాపయ్య కుంటను కాపాడాలి

- బిజెపి నాయకులు డిమాండ్
- భూకబ్జా దారుల మూలంగా పాపయ్యకుంట కనుమరుగయ్యే ప్రమాదం
- పాపయ్య కుంట కబ్జా విషయంలో ఇరిగేషన్ - రెవెన్యూ స్పందించాలి







**కుత్బుల్లాపూర్ - మార్చి 18:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట లోని పాపయ్య కుంట పరిసరాలలో కబ్జాదారులు కబ్జాకు ప్రయత్నిస్తున్నారని తెలిసి ఈరోజు నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు పాపయ్య కుంట చెరువు పరిసర ప్రాంతాలను సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ 2013 కు పూర్వం దాదాపు 11 ఎకరాల పైచిలుక ఉన్న పాపయ్య కుంట చెరువు విస్తీర్ణం 2013 తర్వాత దాదాపు 8 ఎకరాల వరకు కుదించుకు పోయింది . 2025 వచ్చేసరికి ఈ యొక్క పాపయ్య కుంట చెరువు విస్తీర్ణం 5 నుండి 6 ఎకరాలకు తగ్గిందని అధికారులు ,నాయకులు ఇప్పటికైనా పట్టించుకోకపోతే రాబోయే ఐదు సంవత్సరాల తర్వాత ఇక్కడ ఒక చెరువు ఉండేదట అని చెప్పుకుంటారని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో దాదాపు చిన్న పెద్ద చెరువులు కలిపి దాదాపు 25 చెరువులు ఉంటాయని ఈ చెరువులకు సంబంధించి ఫెన్సింగ్ వేసి కాపాడవలసిన ఇరిగేషన్, రెవెన్యూ మున్సిపల్ కమిషనర్ ఎందుకు చెరువులను కాపాడడం లేదని 2024 సెప్టెంబర్ లో పాపయ్య కుంట చెరువు చుట్టూ ఫెన్సింగ్ వేయడానికి దాదాపు 24 లక్షలు నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ ఫండ్స్ నుండి కేటాయించారని చెబుతున్న అధికారులు ఇప్పటివరకు చెరువు చుట్టూ ఫెన్సింగ్ అనేది వేయడం జరగలేదని మరి ఆ 24 లక్షలు ఎవరి జేబుల్లోకి వెళ్లాయో ఇక్కడున్నటువంటి అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు ప్రజలకు తెలియజేయాలని గతంలోనే చెరువు బఫర్ జోన్ లో అక్రమంగా కొన్ని అపార్ట్మెంట్స్ వెలసినప్పుడు వాటిని తూతూ మంత్రంగా కూల్చి వేస్తున్నామని ప్రకటించిన అధికారులు ఇప్పుడు అవే అపార్ట్మెంట్లు పూర్తి అయ్యి అందులో ప్రజలు కూడా నివాసం ఉంటున్న పరిస్థితి రాత్రికి రాత్రి వివిధ బిల్డింగ్ మెటీరియల్ చెరువు పరిసర ప్రాంతాలలో వివిధ ట్రక్కు డాక్టర్ల ద్వారా తరలించి చదును చేస్తున్నారని అలాంటి వారిని గుర్తించి వారి పైన కేసులు వేసినప్పుడే చెరువులు కుంటలు ప్రభుత్వ భూములు ఆక్రమణ కాకుండా కాపాడగలుగుతామని గతంలో ప్రజాప్రతినిధుల ఒత్తిడి ఉందని చెప్పినటువంటి స్థానిక రెవిన్యూ మరియు మున్సిపల్ అధికారులు ఇప్పుడు పాలకమండలి కూడా లేదు కదా పూర్తి అధికారం ఇక్కడ ఉన్న అధికారుల చేతుల్లోనే ఉంది కదా మరి ఎందుకు సంబంధిత కబ్జాదారుల పైన కేసులు పెట్టడం లేదో వారికే తెలియాలి ఇప్పటికైనా రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు మేల్కొని చెరువు చుట్టూ ఫెన్సింగ్ వేయడమే కాకుండా వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి పాపాయకుంట చెరువును కబ్జాల గురి రాకుండా కాపాడాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని తెలియజేశారు

ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాస్ నాగరాజు, మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి రవి యాదవ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా,సతీష్ కృష్ణ, పాండు ,అంజి తదితరులు పాల్గొన్నారు

# అల్వాల్ వాసవీ నగర్ కాలనీ సమస్యల పరిష్కారాన్ని కృషి

### కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి , మార్చి 18 :** అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి వాసవి కాలనీలో సమస్యలపై జలమండలి అధికారులతో కలిసి మంగళవారం పర్యటించారు డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచాలని మౌలిక వసతులను కల్పించాలని కాలనీ వారు ఆమెకు విన్నవించారు కాలనీ ప్రెసిడెంట్ సురేందర్ రెడ్డి జలమండలి మేనేజర్ కృష్ణమాచారి ,శేఖర్ ,ఇమ్రాన్ స్థానిక నాయకులు ప్రేమ్ కుమార్, అరుణ్ , సాజిద్ భాస్కర్ పాల్గొన్నారు

# మచ్చ బొల్లారం చెత్త డంపింగ్ యార్డ్ వల్ల దుర్గంధంలో 50 కాలనీవాసుల్లో ఆందోళన





**అల్వాల్ , నవభూమి ప్రతినిధి, మార్చ్ 18 :** మచ్చ బొల్లారం డివిజన్ 50 కాలనీల ముఖ్య ప్రతినిధులతో డంపింగ్ యార్డ్ దగ్గరమీడియా ప్రెస్ మీట్ నిర్వహించారు. ముఖ్యంగా పార్టీలకతీతంగా తమ గోడు ను విన్నవించారు ఈ డంపింగ్ యార్డ్ వలన పరిసర ప్రాంతాలు నీటి కాలుష్యము వాయు కాలుష్యము భరించలేని దుర్గంధంతో కూడుకపోయాయి డంపింగ్ యార్డ్ తొలగించి హిందూ స్మశాన వాటికకు సహకరించాలని అన్ని పార్టీల నాయకులకు అధికారులకు వేడుకున్నారు అల్వాల్ ప్రాంతం లోని డంపింగ్ కాకుండా వేరే ప్రాంతాల నుండి కూడా ఆటోలు వస్తున్నాయని మొత్తం వాతావరణం కాలుష్యంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు ఈ మురికి కూపము నుండి రక్షించి ప్రాణాలను కాపాడాలని వారికి ఎల్లవేళలా కృతజ్ఞతా భావంగా ఉంటామని వారు పత్రికా ముఖంగా తెలియపరిచారు ఈ కార్యక్రమంలో జేఏసీ జనరల్ సెక్రెటరీ సుధాకర్ పడాల రాజశేఖర్ రెడ్డి కనకయ్య శ్రీనివాస్ రావు నరేష్ రెడ్డి నీలిమ జయలక్ష్మి పుష్ప అరుణ పద్మ భవాని సుమతి అనిత నర్మదా మోసిన పాల్గొన్న వారిలో ఉన్నారు

# వీపనగండ్ల జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల ఘనంగా వీడ్కోలు సమావేశం

**వీపనగండ్ల మార్చి 19 నవభూమి-** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వీపనగండ్ల మండల కేంద్రంలో వార్షికోత్సవం మరియు 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. పాఠశాలలోని తొమ్మిదవ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి భాను ప్రకాష్ సభ అధ్యక్షులుగా నిర్వహించారు.

# అక్రమ నిర్మాణాలకు సహకరించిన జిహెచ్ఎంసి అధికారులపై చర్యలు తీసుకోవాలి

- బీజేపీ నాయకులు ఆకుల సతీష్
- ఎలాంటి బిల్డింగ్ అనుమతి పొందకుండానే, నిర్మాణ పనులు పూర్తి చేస్తున్నారు
- హెూలిస్టిక్ ఆస్పటల్ బిల్డింగ్ ని తక్షణమే సీజ్ చేసి దోషులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి
- హైదర్ నగర్‌లోని సర్వేనెంబర్ 48, ప్లాట్ నెంబర్ 3,4,5,6, నిజాంపేట్ రోడ్‌లో జేఎస్వీఆర్ ప్రాజెక్టుపై చర్యలు తీసుకోవాలి



**కూకట్ పల్లి, మార్చి 18, (నవభూమి ప్రతినిధి) :** అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా సహకరించిన జిహెచ్ఎంసి అధికారులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నేత ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. తక్షణమే ఎన్ఓసి లేని జె ఎస్ వి ఆర్ ప్రాజెక్ట్ (హెూలిస్టిక్ ఆస్పటల్) బిల్డింగ్ ని తక్షణమే సీజ్ చేసి దోషులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని మంగళవారం ఆకుల సతీష్ డిప్యూటీ కమిషనర్ కి, జోనల్ కమిషనర్ ను కలసి పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...హైదర్ నగర్ లోని సర్వేనెంబర్ 48, ప్లాట్ నెంబర్ 3,4,5,6.. నిజాంపేట్ రోడ్ లో జేఎస్వీఆర్ ప్రాజెక్టు నాల, హై టెన్షన్ లైన్ నిబంధనలు అతిక్రమించి నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు పొందడమే కాకుండా నిర్మాణం పై గతంలోనే ఫిర్యాదు చేయగా అప్పటి జిహెచ్ఎంసి ఈవిడిఎం నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. దీంతో బిల్డింగ్ ఆర్క్ పెన్సిల్ సర్టిఫికెట్ నిర్మాణ పనులు ఆపివేయడం జరిగిందని తెలిపారు. ఐతే ఇటీవల కాలంలో ఎలాంటి బిల్డింగ్ అనుమతి పొందకుండానే, నిర్మాణ పనులు పూర్తి చేయడమే కాకుండా అనుమతులు లేని ఆరవంతస్తు నిర్మాణం చేపట్టారని అన్నారు. సెట్ బ్యాక్ నందు ఐరన్ తో రైలింగ్ నిర్మాణం చేస్తున్న రెండవ అంతస్తు లో ఎన్ఓసి లేకుండానే హాస్పిటల్ ను నిర్వహిస్తున్నారన్నారు. మున్సిపల్ అధికారులు లావాదేవీలు నిర్వహిస్తూ వారిపై చర్యలు తీసుకోకుండా హోలిస్టిక్ హాస్పిటల్ కి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరిస్తున్నారని విమర్శించారు

# మంచి నీటి సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన

- నీటి సమస్యను ఎదుర్కొంటున్న మేడ్చల్ ప్రజలు
- కమిషనర్ కలిసిన బీజేపీ నాయకులు



**మేడ్చల్ - మార్చి18:(నవభూమి ప్రతినిధి)** నెల రోజుల నుండి సమయానికి మిషన్ భగీరథ నీళ్లు వదిలాడుకపోవడం, మధ్యలో మధ్యలో రోజుల తరబడి గ్యాప్ వ్యవధి నెలకొనడం వల్ల మేడ్చల్ నగరంలో దాదాపు లక్ష మంది ప్రజలు తీవ్రమైన నీటి సమస్యను ఎదుర్కొంటున్నారుఈ సమస్యపై ఈరోజు ఉదయం పాతూరి సుధాకర్ రెడ్డి రాష్ట్ర బిజెపి నాయకులు, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షురాలు శైలజా హరినాథ్, కానుగంటి వంశీ వంజరి కమిషనర్ ను కలిసి నిలదీయడం జరిగింది.ఈ సందర్భంలో అక్కడే కాంగ్రెస్ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి చెరువు కొమ్ము శేఖర్ గౌడ్ కూడా ఉన్నారు. వారు కూడా ఈ సమస్యపై స్పందించారు. వెంటనే మేడ్చల్ నగరానికి నీటి సమస్య పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికగా పనిచేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ సమస్యపై కమిషనర్ వివరణ ఇస్తూ కీసర బ్రహ్మోత్సవాలు యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాల కారణంగా మేడ్చల్ ప్రాంతానికి విడుదల చేయాల్సిన నీరును అక్కడికి మళ్ళించడం ద్వారా ఈ సమస్య ఏర్పడింది.భగీరథ నీటి సప్లయ్ అధికారులను మేం కూడా సంప్రదిస్తున్నాం రెండు మూడు రోజుల్లో నేటి సమస్య ఉండకుండా చూస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు . జనతా పార్టీ తరపున మిషన్ భగీరథ నీళ్లు రాకముందు మేడ్చల్ నగరానికి బర్మాజిగూడ నుండి నీటిని సప్లయ్ చేస్తున్న నీటి పైప్ లైన్ వ్యవస్థను పునరుద్దావించాలని ఈ సందర్భంగా కమిషనర్ గారికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ సూచనపై కమిషనర్ కూడా సానుకూలంగా స్పందించి ప్రత్యేక నిధులతో ఈ వ్యవస్థను పునరుద్ధరించి మేడ్చల్ నగరానికి శాశ్వతంగా నీటి సమస్య పరిష్కరించే విధంగా చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# అసెంబ్లీలో బీసీ బిల్లు ప్రవేశ పెట్టడానికి ప్రధాన కారణం ఆర్ కృష్ణయ్య పోరాట ఫలితమే

- జిల్లా, బీసీ సంక్షేమ సంఘం, బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ



**కూకట్‌పల్లి, మార్చ్ 18, నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీ బిల్లు ప్రవేశపెట్టడానికి ప్రధాన కారణం గత ఐదు దశాబ్దాల గౌరవ పార్లమెంటు సభ్యులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణన్న పోరాట ఫలితమే అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, బీసీ సంక్షేమ సంఘం, బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు కూకట్ పల్లి వాస్తవ్యులు తెల్ల హరికృష్ణ తెలిపారు. అసెంబ్లీలో బీసీ బిల్లు మీద చర్చ జరుగుతున్న సందర్భంగా గతంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మీదకు, కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు పంచాయతీ ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు కల్పించడమే కాకుండా...బీసీలకు విద్యా ఉద్యోగ ఉపాధి రంగాలలో కూడా రిజర్వేషన్లు కల్పించే బిల్లులను ప్రవేశపెట్టారన్నారు. ఈ తరుణంలో చట్టరూపం దాల్చే వరకు ప్రభుత్వం నియమ నిబద్ధతతో కృషి చేయాలని కోరారు. అదే రకంగా బీసీ గురుకులాల బలోపేతం బీసీ సంక్షేమ హాస్టల్లో బలోపేతం కోసం రేపు ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల రూపాయల బడ్జెట్ను కేటాయిస్తామన్నారు. రేపు బడ్జెట్లో ఆ రకమైన కేటాయింపులు ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీ విద్యార్థులకు బీసీ స్టడీ సర్కిల్ ద్వారా నాణ్యమైన కోచింగ్ అందించి, ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చేలా ప్రభుత్వం కృషి చేయాలని తెల్ల హరికృష్ణ తెలిపారు. విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లు ఫీజు రియంబర్స్మెంట్లు మెస్ బకాయిలకు రేపు బడ్జెట్లో నిధులు కేటాయించి విద్యార్థులను ఆదుకోవాలని కోరారు.

# ఇద్దరు స్నేహితుల మధ్య డబ్బుల విషయంలో ఘర్షణ: కిడ్నాప్‌కు దారితీసిన గొడవ

**కుత్బుల్లాపూర్ - మార్చి 18:(నవభూమి ప్రతినిధి)** పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు స్నేహితుల మధ్య డబ్బుల గొడవ ఘర్షణకు దారితీసి కిడ్నాప్ వ్యవహారం దాకా వెళ్ళింది.పేట్ బషీరాబాద్ పోలీసుల ను ఆశ్రయించిన ఇరు వర్గాలు. న్యూ ఇయర్ ఈవెంట్ కోసం 5 లక్షలు శ్రీనాథ్ రెడ్డి దగ్గర అప్పుతీసుకున్న యశ్వంత్ అనే యువకుడు తీసుకున్న డబ్బులు ఇవ్వమని శ్రీనాథ్ అడగడంతో ప్రస్తుతం లేవు ..అని చెప్పడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది.14 న హెూలీ రోజు కలుద్దాం అంటూ పిలిచి శ్రీనాథ్ తన స్నేహితులతో కలసి తన పై దాడి చేసినట్లు యశ్వంత్ తన కుటుంబ సభ్యులకు తెలపడంతో కొడుకు కనిపించడం లేదంటూ పేట్ బషీరాబాద్ పియస్ లో బాధితుడి తల్లి శ్రీనాథ్ రెడ్డి, తో పాటు 15 మంది పై పిర్యాదు చేసింది.తల్లి పిర్యాదు పై 118(1), 127(2) %దీబీూ% సెక్షన్స్ కింద కేసు నమోదు పేట్ బషీరాబాద్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు..పోలీసు వివరణ కోరగా ఆర్ధిక లావాదేవీల మధ్య జరిగిన గొడవ ,కిడ్నాప్ వ్యవహారం కాదని ,గొడవ జరిగిన చోట సి.సి ఫుటేజ్ లు పరిశీలించి దర్యాప్తు చేస్తున్నామని అన్నారుమీడియా వారు వివరణ కొరగా మాట్లాడాడానికి నిరాకరించిన పేట్ బషీరాబాద్ సి.ఐ

# మటన్ చికెన్ షాపుల ఆవరణలో పరిశుభ్రత పాటించాలి

**బాలానగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నర్సింహ రాజు**

**సీఐ నర్సింహ రాజును మర్యాదపూర్వకంగా కలసిన నూతన మటన్, చికెన్ షాప్ యజమానుల సంఘం**

**బాధ్యులకు పలు సూచనలు అందించిన బాలానగర్ సిఐ**





**కూకట్‌పల్లి, మార్చి 18, (నవభూమి ప్రతినిధి ) :** షాపుల ఆవరణలో పరిశుభ్రత పాటించాలని బాలానగర్ సీఐ నర్సింహ రాజు అన్నారు. బాలానగర్‌లో నూతనంగా ఏర్పడిన మటన్ అండ్ చికెన్ షాప్ యజమానుల సంఘం మంగళవారం బాలానగర్ సీఐ నర్సింహ రాజును వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు మహమ్మద్ జహంగీర్, సీఐ నర్సింహ రాజును శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం సీఐ నర్సింహ రాజుతో సంఘం సభ్యులు పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహ రాజు సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యత, ప్రభుత్వం ఆమోదించిన సరైన తూనికలు, కొలత పరికరాలను మాత్రమే ఉపయోగించడం, ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించడం వంటి ముఖ్యమైన సూచనలు అందించారు. ఈ సమావేశంలో సంఘం సభ్యులు ఏండి. ఇక్రాముద్దీన్, ఏండి. నసీర్, ఏండి. సలీం, ఏండి. మక్బూల్, ఏండి. రఫీక్, ఏండి. అంజాత్, ఏండి. ఇలియాస్, ఏండి. ఖలీం, ఏండి. మునవార్, ఏండి. బాబా, ఏండి. సోహైల్ తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్నేషనల్ వాసవి మహిళా సమాఖ్య, దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహణ

**■ మహిళలు లేనిదే మనుగడలేదు**





**ఎల్బీనగర్ నవబూమి ప్రతినిధి-** ఇంటర్నేషనల్ వాసవి మహిళా సమైక్య నాగోల్ శుభం కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఉప్పల రాజ్యలక్ష్మి శ్రీధర్ గుప్తా ఆధ్వర్యంలో జరిగినటువంటి ఇంటర్నేషనల్ వాసవి మహిళా సమైక్య ఘనంగా నిర్వహించినారు ముఖ్య అతిథులుగా టీజీ వెంకటేష్ నిజామాబాద్ ఎమ్మెల్యే సూర్యనారాయణ పేరాల శేఖర్ ముఖ్యఅతిథిగా హాజరై మహిళల శతాబ్ది ఉత్సవాలలో మాట్లాడుతూ మహిళలు రాజకీయ రంగంలో ఎంతో ఎదగాలని వారు ఎంతో కష్టపడుతూ అటు ఇంటిలోనూ ఇటు ఉద్యోగంలోనూ అటు వ్యాపార రంగం లోను ఎన్నో రకాలుగా పనిచేస్తూ ఉంటారు స్త్రీలు ఎక్కడైతే గౌరవించబడతారో ఆ దేశం ఎంతో గొప్పదని అన్నారు మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించగల శక్తి మహిళలకు ఉంటుందని మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని చట్టసభలలో వాళ్ళకి రావాల్సిన వాటా వారికి రావాలని అన్నారు మన దేశ సంస్కృతి కి సాంప్రదాయాల కు మహిళలని అన్నారు మహిళకు ఉన్న శక్తి చాలా గొప్పది ఇంకా ఎంతో సాధించాల్సింది ఉంది మహిళ సాధికారతను సాధించినట్లయితే పూర్తిగా అభివృద్ధి చెందినట్లు అని కొనియాడారు ఉప్పల రాజ్యలక్ష్మి మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో పిల్లల రక్షణ పిల్లల ఉన్నతమైన చదువులు చదివి ఉన్నత స్థాయికి మహిళలు ఎదగాలని మహిళల హక్కులు శాసించే స్థాయికి రావాలని ఈ సందర్భంగా అన్నారు మహిళలకు కుట్టు మిషన్లు సైకిళ్లు స్కూటీలు పేద విద్యార్థులకు చదువుల కోసం ఇంటర్నేషనల్ వాసవి మహిళ సమక్య వారు పేద విద్యార్థులకు డబ్బు సహకారం అందించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు అనంతరం మహిళలు సంస్కృత కార్యక్రమాలు దాండియా ఆటలు ఆడి ప్రేక్షకులను ఎంతగానో ఆకర్షించాయి అని అన్నారు

# పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డికి సత్కారం

**■ బీజేపీ శేరిలింగంపల్లి ఇంచార్జ్ రవికుమార్ యాదవ్**





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 18:** కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందిన చిన్నమైల్ అంజిరెడ్డికి శేరిలింగంపల్లి అసెంబ్లీ బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎం.రవికుమార్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఆయన సతీమణి అయిన సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డిలను రామచంద్ర పురంలోని నివాసంలో మంగళవారం కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి ప్రజల మద్దతు గణనీయంగా పెరుగుతుందని అన్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీగా అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మల్క కొమరయ్య గెలుపొందారని తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న ప్రజా సమస్యలపై శాసన మండలిలో గళం విప్పేందుకు మరో రెండు గొంతుకలు కలిశాయన్నారు. అంజిరెడ్డి ఎల్లప్పుడూ పోరాట యోధులేనని, యువత తరపున పోరాటం చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చేలా కృషి చేస్తారని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ బిజెపి మాజీ అధ్యక్షుడు గొల్లపల్లి రాంరెడ్డి, భూపాల్ రెడ్డి, మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి సీతారామరాజు, మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్, సీనియర్ నాయకులు రాజిరెడ్డి, గణేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు

# నవభారత్‌లో ఘనంగా గ్లోకోమా వారోత్సవాలు




**పాల్వంచ మార్చి 18 నవభూమి ప్రతినిధి:** పట్టణ పరిధి లోని ఎల్వీ ప్రసాద్ నేత్ర విజ్ఞాన సంస్థ, నవభారత్ కంటి ఆసుపత్రి లో మంగళవారం గ్లోకోమా వారోత్సవాల సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో గ్లోకోమా పై అవగాహన సదస్సు ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రి కి చెందిన డాక్టర్ సిద్ధార్థ దీక్షిత్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నవభారత్ ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి లో మార్చ్ 9 నుండి 15 వ తారీఖు వరకు గ్లూకోమా వార్షికోత్సవ సందర్భంగా ఈ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం గ్లోకోమా (నీటి కాసులు) వ్యాధిని నిర్మూలించడం అన్నారు. గ్లోకోమ వ్యాధి గురించి వివరాలు ఈ వ్యాధి ఎలా వస్తుంది, వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆహారం, చేయవలసిన వ్యాయామం, గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నవభారత్ కంటి ఆసుపత్రి కి సంబంధించిన డాక్టర్ శ్వేత మాట్లాడుతూ గ్లూకోమా అనేది చూపు దొంగ ఈ వ్యాధి త్వరగా గుర్తిస్తే, ఈ వ్యాధిని త్వరగా నిర్మూలించవచ్చునన్నారు. ఈ వ్యాధి వచ్చినవారికి లక్షణాలు ముందుగా తెలియదని, 40 సంవత్సరాలు పై బడిన వారు కంటి పరీక్షలు చేయించుకోవడం వల్ల ఈ వ్యాధి అనేది బయటపడుతుందన్నారు. ఈ గ్లూకోమా వల్ల సైడ్ విజన్ అనేది తగ్గుతూ వస్తుందని, కంటి నరంలో ఒత్తిడి ఎక్కువ అవ్వడం కూడా చూపు మందగిస్తుందన్నారు.

# శ్రీదేవి టాకీస్ రోడ్డులో ఆక్రమణల కూల్చివేతలు

## 150 అడుగుల రోడ్డు విస్తరణ పనులకు శ్రీకారం





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 18:** చందానగర్ డివిజన్ పరిధిలోని శ్రీదేవి టాకీస్-అమీన్ పూర్ రోడ్డులోని పలు ఆక్రమణలను చందానగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. ఓల్డ్ ముంబాయి రోడ్డు, శ్రీదేవి టాకీస్ రోడ్డు మూల మలుపు వద్ద ఉన్న రేకుల షెడ్డుతో పాటు రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న పలు షట్టర్లను తొలగించారు. శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ పి.మోహన్ రెడ్డి పర్యవేక్షణలో పట్టణ ప్రణాళిక విభాగం అధికారుల ఆధ్వర్యంలో మంగళవారం జెసిబి యంత్రంతో తొలగించారు. ముంబాయి జాతీయ రహదారి 65పై బీహెచ్ఈఎల్ నూతన ఫ్లైఓవర్ వద్ద నుండి 150 అడుగుల శ్రీదేవి థియేటర్-అమీన్‌పూర్ లింక్ రోడ్డు పనులు చేపట్టనున్నామని ఉప కమీషనర్ తెలియజేశారు.

# బిఆర్ఎస్వీ నాయకుల ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు

## అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు: బిఆర్ఎస్వి నాయకులు ముంత శివ

**వీపనగండ్ల మార్చి 19 నవభూమి-** వీపనగండ్ల మండలం కేంద్రంలో ముందస్తుగా బిఆర్ఎస్వి విద్యార్థి నాయకులను అరెస్టు చేసిన పోలీసులు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుతీరి సుమారు 15 నెలలు గడుస్తున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని నియమించకుండా రాష్ట్రంలో విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తుండడమే కాక, ప్రపంచానికి అనేకమంది ఆణిముత్యాలైన విద్యావంతులను అందించి, తెలంగాణ రాష్ట్రానికి మకుటాయమానంగా నిలిచిన ఉస్మానియా విశ్వవిద్యాలయం భూముల అమ్మకానికి అదే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని తీసుకోవడాన్ని నిరసిస్తూ మంగళవారం బిఆర్ఎస్వి రాష్ట్ర శాఖ తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొనడానికి సిద్ధమవుతున్న బిఆర్ఎస్వి నాయకులు ముంత శివ యాదవ్, మంగ దొడ్డి శేఖర్ యాదవ్, మండ్ల వీరబాబు నల్ల బోతుల క్రాంతి సాయిరాజ్, అశోక్, చెన్నయ్య,మహేంద్ర పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం కాకుండా పోరాడుతున్న తమను ముందస్తు ఆరెస్టులతో రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవడం తగదని బిఆర్ఎస్వి నాయకులు తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు సృష్టించినా తమ పోరాటాలు ఆపబోమని వారు హెచ్చరించారు. ఈ కానిస్టేబులు




# కూకట్‌పల్లి మెడిప్లస్ డయాగ్నస్టిక్ సెంటర్ నిర్లక్ష్య వైద్యం

- టెస్టుల నిమిత్తం సెంటర్‌కి వెళ్ళిన మహిళకు ఇచ్చిన ఇంజక్షన్‌తో ప్రాణాపాయం
- ఇన్ఫెక్షన్‌గా మారి చేతి మీద మొత్తం బబుల్స్ మారిన ఇంజక్షన్ మందు










**కూకట్‌పల్లి, మార్చి 18, నవభూమి ప్రతినిధి:** కూకట్ పల్లి మెడ్ ప్లస్ డయాగ్నస్టిక్ సెంటర్లో వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతో ఓ మహిళ ప్రాణాల పైకి తెచ్చింది. సోమవారం ఉదయం కూకట్ పల్లిలోని డయాగ్నస్టిక్ సెంటర్ కు మహిళ టెస్టుల నిమిత్తం వెళ్ళింది. అక్కడున్న సిబ్బంది చేతులకు ఇవ్వాల్సిన ఇంజక్షన్, ఇవ్వాల్సిన చోట కాకుండా మరోచోట ఇవ్వడంతో ఇన్ఫెక్షన్ గా మారింది. అనంతరం రెండు గంటల తర్వాత చేతు మీద మొత్తం బబుల్స్ రావడంతో మరలా తిరిగి డయాగ్నస్టిక్ సెంటర్లోని వైద్యులను ఆశ్రయించారు. అక్కడి వైద్యులు పొందన లేని సమాధానం చెప్పడమే కాకుండా, రెండు రోజుల్లో తగ్గిపోతుందిలే అంటూ నిర్లక్ష్య సమాధానంపై కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా తనకు ఎటువంటి ఇంజక్షన్ ఇచ్చారు అనేదానిపై వివరణ కోరగా, దురుసుగా ప్రవర్తించడమే కాకుండా తమని పట్టించుకోలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో బాధితులు కూకట్ పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కాగా ఇదే ఇదే డయాగ్నస్టిక్ సెంటర్ పై పలు ఆరోపణ ఉన్నట్లు తేలింది. ఒకరికి ఇవ్వాల్సిన రిపోర్టులు మరొకరికి ఇచ్చిన దాఖలాలు కూడా ఉన్నాయని అక్కడి వారు తెలిపారు. జరిగిన నిర్లక్ష్య వైద్యంపై డయాగ్నస్టిక్ సెంటర్ వారిని వివరణ కోరగా ప్రతి హాస్పిటల్లో సెంటర్లలో ఇలానే జరుగుతాయని, వారికి పొంతన లేని నిర్లక్ష్య సమాధానం చెప్పారని బాధితులు వాపోయారు.

# నిత్యం సేవ చేయడమే మా లక్ష్యం

- తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య
- తండ్రి అత్తమ్మ జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు




**రామగిరి మార్చి 18 నవభూమి:** పేద ప్రజలకు నిత్యం సేవ చేయడమే మా లక్ష్యం అని ముత్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు అన్నారు. మంగళవారం రామగిరి మండలం ముత్యాల గ్రామంలో గోదావరిఖని మంథని ప్రధాన రహదారిపై లావణ్య నాగరాజు తండ్రి కన్నం బొందయ్య అత్తమ్మ రామగిరి నంబమ్మ జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయాల్లో ఉన్నా లేకున్నా ఎల్లవేళలా ప్రజలకు సేవ చేయడమే మా కర్తవ్యం అని వేసవిని దృష్టిలో పెట్టుకొని బాటసారిలకు దాహార్తి తీర్చేందుకు ఈ చలివేంద్రం ప్రారంభించడం జరిగిందని లావణ్య తెలిపారు. తాను పదవిలో ఉన్న లేకున్నా ప్రజా సేవ చేయడమే తమ మొదటి కర్తవ్యం అని అన్నారు. త్రాగునీరు అందించడం గొప్పదనమని దాహార్తి తీర్చడం మహా పుణ్యమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# పరీక్షలను ధైర్యంగా ఎదుర్కోండి

- పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష పాడ్స్, పెన్నుల పంపిణీ
- 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ. 5 వేలు నగదు బహుమతి
- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్



**రామగిరి మార్చి 18 నవభూమి:** పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా ధైర్యంగా పరీక్షలను ఎదుర్కోవాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్ పిలుపునిచ్చారు. రామిని రమేష్ స్మారకార్థం ఆయన సోదరుడు రామిని గోపాలకృష్ణ ఆధ్వర్యంలో నాగేపల్లి ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్, ఎరేజర్, రబ్బర్, స్కేల్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... చదువుకు మార్కులే కొలమానం కాకూడదు కానీ పోటీ ప్రపంచంలో ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మార్కులు సాధించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పాఠశాలలో చదువుతున్న 24 మంది విద్యార్థులకు 24 మంది 10 జీపీఏ సాధించాలని ఆకాంక్షించారు. 10 జీపీఏ సాధించిన ప్రతి విద్యార్థికి రూ. 5 వేలు నగదు బహుమతి అందజేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు, రైతుబంధు అధ్యక్షుడు మేధరవేన కుమార్ యాదవ్, బీఆరెస్ పట్టణ అధ్యక్షులు గద్దల శంకర్, కాపురవేన భాస్కర్, నాయకులు చెల్కల జవహర్, మేడగొని రాజన్న, వేగోలపు శ్రీనివాస్ కొండవేన ప్రభాకర్, మట్ట రాజు, కాట అనిల్, కొండవేన సుధాకర్, మట్ట ఓదెలు, పంకు, బాలయ్య, మల్యాల సారయ్య తదితరులు పాల్గొన్నారు.